ముగ్ధావిరహోత్కంఠిత. శా॥ ఎంచన్నాపతి రాఁడదే మొమరియేమేణా క్షీ తోఁ గూడెనో । యంచుంజంతిలు నెచ్చెలిన్నడుప డెంతై నంగదున్ని గ్గున । న్నించునెవ్వచ్చనియూర్పులంజకితదృక్షి రేజమై చూడదుం। గించి త్ప్రక్వమధూకపాండురుచిఁజెక్కిళ్లన్వహించున్వడిఁ ॥ ౨

మధ్యావిరహోత్కంఠిత. చ॥ పిలువఁగఁ బోదునెచ్చెలియ పిల్చిన మార్గముకనుప్రిభీతిచే । నిలిచెనో కాక యెక్కనపనీరజగంధికి చిక్కెనో

యనిం । గళవళమంది బాష్పములు గ్రమ్మగనుండు లతాంగికర్ణసం ।
చలితసువర్ణకైతకరజంబులుకన్నులరాల్చె సంబునన్॥ ౩

ప్రౌఢావిరహోత్కంఠిత. ఉ॥ తల్లివినీవెరాత్రి యిఁక దండ్రివినీవె మ
హాంధకారమా । చల్లనిచుట్టమా దుప్పరసాలమ నెచ్చెలివైనకుంజమా।
వల్లభుఁడైనమాధవుఁడు వైఖరిగానిటకేలరాఁడునా । తల్లడమొల్లదీరనదిత
థ్యముగా వివరించిపల్కఁ గదే॥ ౪

పరకీయావిరహోత్కంఠిత. చ॥ వనములనిల్పితిన్ జలదవారికణంబులఁ
బానమాడితి । స్మరపిజపూజజేసితిని మాటికిగమ్మనిపూలరాత్రిచే। నను
వుగజాగరవ్రతముపందితి సిగ్గునుదానమిచ్చియు । ఘనతపమాచరించి
యును కాంతుఁడు రాఁడికనేమిసేయుదున్। ౫

సామాన్యావిరహోత్కంఠిత.

ఉ॥ కాంతుఁడు రాఁడిదేమొ యొక కామినిఁ జేరెనొ కాకయంచు
దాఁ । జింతమొనర్చుచుం బెదరుచిత్తముతో ఘన బాష్పధార
నే । తాంతమునందుజాలకన సఖాగ్రముల న్వెలివారజిమ్మియు। త్యక్త
ధనాభిలాష వెలయాలుదిశల్గనుఁ గాతరాక్షియై। ౬

ఇది కేవలవిరహోత్కంఠితాలక్షణంబగు తృతీయకుసుమము.

—:o:—

వ॥ సంకేతస్థలంబున వంచింపంబడి పతిం గానక చింతించునది విప్రల
బ్ధ- అత్యంత వేదన నిట్టూర్పు సఖీజనులందూరుకొనుట విరహపడుట కన్నీ
రునించుట మూర్ఛిల్లుట మొదలగునవస్థలంగలదియగు॥ ౧

ముగ్ధావిప్రలబ్ధ.

చ॥ చెలియలతప్పబాసవగ జేసి నికుంజముఁ జేరియచ్చట । న్నలకొని
నాథులేమిగని నిల్చియునిల్వఁగఁ దత్తరంబున । న్నలితమదభ్రమద్భ్రమర
లాస్యచమత్కృతులుప్పతిల్లగా । సాంపుఁబిసాళిచేఁ బెదరుబాపుఁ జూ
చెనవోఢచెంతలన్॥ ౨

మధ్యావిప్రలబ్ధ.

చ॥ పరుషడినాలతాంగి మొదబాటగు గేళిగృహంబు కేఁగె । వ్వరు

సరిగ నెఱుఁగాంచి నునువాతెర యూర్పులగందువారగా । సరసోరసాక్షు-
మాటవగ లర్థవికస్వర లోచనద్వయం । బరమొన పంటనొక్కు-మదుప
చ్చునపెంపగనిల్చి నెవ్వరే ॥ 3

పారిధావిప్రలబ్ధ.

ఉ। శారదరాత్రిరాయసవికస్వరలోచన వచ్చిశూన్యపం । కేతగృ
హాంబుగాంచి ఝషకేతనుఘోరశరయుం దలంచితా । దూతికనంపద
న్యోఁ జలిత్తో నన చేమియుజాడ దెవ్వరి । న్యాతిగనెంతమారహరపోవ
నెనన్నని నీ సెగెంరశ్ । ౪

పరకీయావిప్రలబ్ధ.

చ। సలియుంభద్రభుజంగమ స్తకమునంట న్మౌక్తికమాలంకసో । జ్వల
గాఢానక బాటియుం గుంభమున ధ్వాంతంబుఁ జేపట్టియుం । జెలినాథుంగన
లెక నిరిసిము గిరిశ పంగి జూచెన్మహా । కులమైకాంతకృతాంతమత్త
ముహాపాపుషించుగా నెన్నదఁ । ౫

సామాన్యావిప్రలబ్ధ.

చ॥ నగనుంగోష్ఠిసంవినలు సల్పుచురుండుమువారకాంతయుం । బరు
సడి మాంతిచేఁ గపటభావలనంచితయమ్యోనేనితా । పరివిగనానటద్భ్రమ
రపిక్కు నిరపాయ పల్లవాంతో । గెరంబుచు బుప్పవసంభమున కేళివికుం
జమునఁ వ్రాలెంపుగౌ ॥ ౬

ఇది కేవలవిప్రలబ్ధాలక్షణోదాహరణ నతోషకాంతుముము.

—:o:—

వ॥ అన్యోపభోగచిహ్నంబుతో బాగేతఃకాలంబున వచ్చుపతింగనికో
పించునది ఖండిత యసూయాలాప చింతాసంతాప నిశ్వాస నిర్వేదతూష్ణీం
భావాదిచేష్టలుగలిగియుండు ॥ ౧

ముగ్ధఖండిత.

ఉ। ఎన్నగిసియెపంగిలసిచిహ్నమిదేమనియమ్మెమోన దా । నొన్నిపమా
రగానడుగనిచ్చదినంచునవోధసంతట । న్కన్నవజేయముగ్ధమ్యనగిమచ్చిక
లెన్నవమానం పాలం । గెన్నలుఁ గన్నెయుచ్చటనా గానన పల్లభడఁగి

తెల్పుఁడీ ॥ ౨

మధ్యాఖండిత.

చ॥ కులుకుఁ బిసాళినిబ్బరపుగుబ్బలరొమ్మునఁబోటుసీటుల । న్వలపు ల్మిమీరు ప్రాణవిభువక్షముగన్గొని వేడియూర్పులం ॥ బలుమరునంపదే మియును బల్కదుకొత్తరమందివేకువ । న్మలయజగంధివేగముఖమజ్జన రీతులనాడె బాష్పముల్॥ ౩

ప్రౌఢాఖండిత.

చ॥ పరపతిఫాలకుంకుమముఫాలమునంటినినాధుఁజూచియుం । బనుప ములాడదూర్పసెగబారగఁ జూడదుమోమువాంచిచి । త్తరువుమెఱుఁగు బొమ్మయనఁ దన్ప్రభాతమునుమంగళంబుగా । మనుపుగ జేటిచే నిలువుట ద్దముఁ గైకొనిమాపనేర్పునన్॥ ౪

పరకీయాఖండిత.

ఉ॥ నారిసవేత్రియొత్తిలిఁ సందిటిదండలనొక్కవేళ్ళను । దీనగునా థుకంఠమునుడెల్లముగాగనియన్యభీతిచే । నారెనుపూస ... లుసెప్పదు వాఁగొనగోరుమీటులం । దూరమునన్మెలఁగు నలుడు ముఁగంబునఁ జిమ్మెఁ బాష్పముల్। ౫

సామాన్యాఖండిత.

చ। గుహతులనిగపతుమున గుబ్బలపోటుగిసంగసమ్యోనే । నెరవున జూడిపత్తిమును వేడుకకిచ్చిన రామ్మునక్కసే । పిరవునెంకనేమయిన ని మ్మనుమ న్వలయాలునాధునిం । గరముబట్టికోప్రసెఁగడుకంకణనాద ముల్లుప్లిగన్॥ ౬

ఇది కేవలఖండితాలక్షణంబగు పంచమకుసుమము.

—:o:—

వ॥ కోపంబున బతిపైబు వెడలించి పిదపఁ బశ్చాత్తాపంబుచే వ్యథ జెం దునది కలహాంతరిత భ్రమను పరితాపము నిట్టూర్పు సమ్మానవేసన ప్రియోపచారం ... యగు॥ ౧

సుగంధి పుష్పాణి .

చ॥ వెనుకొని ప్రాణనాయకుని వేడదు సిగ్గున నాప్తమౌ సఖీ । జనము
లతోడ నేమియును సన్నల దెల్పదు చందనానిలం । బొనరగనీవ మిక్కిలిని
రోధవిమూఢతరాంతరంగయై । చిరునవపాంగ బాష్పములఁ జిమ్ము మదాశ్రు
క్కృ గృహాంతరంబునన్। ౨

మధ్యాకలహాంతరిత.

చ॥ తెలివిడి నాసఖీతతికి దెల్పక దీరదు దుఃఖమెంతయుం । దెలిపెదన
న్న నామనము దిగ్గున సిగ్గున నెగ్గులాడెడు । న్వలనిక నెట్లులంచుఁ దన వ్ర
భువతోఁ గలహించు చందము । జెలులకుఁ దెల్ప జేయువచిపదుగాఁ మి
త్రోత్తమాంగయై॥ ౩

ప్రౌఢాకలహాంతరిత.

చ॥ సొలయుచు నవ్రిమామిగుల శోణితమందగ వేలనయ్యయో । పలు
కులవాగ్విరోధము బన్నితి వేమిటికే కరాబ్జమా । చలమున నోరసజ్జమె
కన కోపముగాఁ గలహింప చేసితే । వలనుగ నైన ధృష్టులగువారలెటింగరు
గాహితార్థములే । ౪

పరకీయాకలహాంతరిత.

చ॥ పొలిసెను ధైర్యసంతము డిపోయెను లజ్జయు కడ్డిపంచనై । కేంగు
రువుల్లఘుత్వము గాంచిరి వాహిను లెల్లఁ గాల్వలై । యలవడ నేమినో
జ్ఞూరకట్టి విభున్మది లేకఁ బొమ్మనన్ । వలసినకోపమందబలవంతుడుగాఁ
డెవిధాతయేటికిన్॥ ౫

సామాన్యాకలహాంతరిత.

చ॥ ఎడనెడ రాసులై ధనము లెవ్వనివల్ల గృహంబుఁ జేరునా । వెడని
లు రాయలట్టి ఘనవీరుడు ప్రోవనిబంటువయ్యెనా । దడయక నట్టిదాత
నాకతస్వమనైచకఁ బొమ్మటంచిహా । పెడతలమంచుగా యువతి బృంద
ము కల్లనుబుద్ధిమెన్నగన్॥ ౬

ఇది కేవల సామాన్యాలక్షణంబగు మమ్మనుచున్నము.

వా। పతిచే శాంతరిగొనుట యం. వస్త్రాంబోనుసది ప్రోషితభ
ర్తృక కన్యాశౌనస్రాగాంచి యుం॥ ౧

ముగ్ధాప్రోషితభర్తృక.

ఉ॥ కేవలదుఃఖమందియు సఖీతతితోఁ వచియింపనోపదు దా। శైవలశ
య్యఁ జేసియును సైఁపదు సిగ్గునఁ బవ్వళింపగా। నావలగద్దనస్వరము నంద
దుచింపదు బాష్పబిందువు। ల్బాపజుఁ డేమెరుంగు నంభా మహిపాంచి
దురంతతాపముల్॥ ౨

మధ్యాప్రోషితభర్తృక.

ఉ॥ చీరయు ముమ్ము కట్టదు దవేరులు నెప్పటికంకణాంబులే। తిరుపురిన్
కోటియునసీను శిరోమ్ముననున్న దేకదా। భూమమనాంగనాంకురణంబార్తి
వనంతమహోత్సవంబులన్। వేసగిదోఁచన్నయునువిరుల్ కాదిని సు
మిత్రులోన్। ౩

ప్రౌఢాప్రోషితభర్తృక.

చ॥ ముగువు చెంగుకమ్మినును మొగ్గలు పూసులును నిప్పు। ప్రియ
వడిరత్నకాంచివిభు ప్రినముతోఁ జనెఁగూషియక్కఁ గా। యెంపికగు నా
డిగ్గెను విరనున్నదో లేదో యటంచుజూచెగా। వెన్నెలవంపికకం
గఁబచేసను వాస్తిమూలముః। ౪

పరకీయాప్రోషితభర్తృక.

ఉ॥ అత్తయొసంగు కీరజములంటదుకన్నొమ్మసిగిజూచిదా। నిర్ణయ పాత్ర
ధారణకు చేమగునోయనిసోడికోడలుం। బత్తుగమాటలాడి చవిసల్కు
కుత్తరమిమ్మనాళ్లలో। విత్తజికిడియూర్పణము భీతిచిత్తము తత్త
రిలంగనే॥ ౫

సామాన్యాప్రోషితభర్తృక.

చ॥ విరివిగగానవావిరహవేదనచేనగు ప్రేమమొలెంచిన। త్వరగతిగాం
తుఁడేమగుస వచ్చినవార్థమలీయగోరుదా। మరికినుపమ్మునన్మోమి
మాటికివాకిటనిల్చి వెక్కుచుం। జిరముగ బాష్పబిందువులఁ జిందువర్యా
గస వెగ్గలంబుగన్॥ ౬

ఇది కేవలప్రోషితభర్తృకాలక్షణంబగుసప్తమకుసుమము.

—:o:—

వ॥ తా నాయకు ననుసరించుట లేక నాయకుఁ దన ననుసరింపఁ జేయుటమైనం జేయునది యభిసారిక సమయోచితాలంకారము శంకానుబుద్ధి నిపుణత కపటము సాహసము మొదలగుచేష్టలం గలదియల॥ ౧

ముగ్ధాభిసారిక.

పరగన్వారిదతాంత్రికుండు తెలిపెన్ బ్రస్థానమై మిత్రము । స్మరుపుం దూతికలీలదోచెఁ దిమిరాసీకంబుఝిల్లీధ్వను । ల్వరకల్యాణసుమంత్రి ముల్వాలికె హేలంగేళిసాంకేతికో ॥ త్తరకుంజంబును జేరువేళయిదిమ గ్గాసిగ్గు రావింపవే। ౨

మధ్యాభిసారిక.

చ॥ తెరువులనున్న సర్పముల దీకొనివచ్చిన నీవ దేమకో । గరిమగమద్భుజార్పణకుఁ గంపము జెందెదు వారిదధ్వనిన్ । వెరువక ధీరవయ్యుఁ దమి వేళల నొక్కతెగాగవచ్చు నీ । వరయఁగ మధ్యచోరచన కావలి మోమిడ దేమి సేసెదన్॥ 3

ప్రౌఢాభిసారిక.

చ॥ గురుకుచభారభీరు నవకోమలపల్లవపాదచారివై । వెరవున నాథుఁ జేరఁగల వేబలుజీకటినందు కేమియో । సరసిజగంధి సూనశరసారథి బాహుకలానిరూఢిచే । నోరపగునా మనోరథరథోద్ధతి కల్గ భయంబ దేటికిన్॥

పరకీయాభిసారిక.

చ॥ అలయభిసారికాంగనల కందరకున్నరియే గణింపఁగా। జలదమె భానుమంపటిము నంతమనంబు వెలుంగుపయ్యదే । కలునలశయ్య రేపనలుకాననమంగజకేళిశాలయో । మలయజగంధిరో వినుము విమార్గమె మార్గమగుం దలంపఁగన్॥ ౫

జ్యోత్స్నాభిసారిక.

చ॥ చిలుగుమణుంగుగట్టి చిరుచిక్కనిగంధమలందిపూపులం । గలకలనవ్వునవ్వు చెంగంబలు వెన్నెలవేళ నాథునిం । గలయఁగ బైలు దేరన కంతుఁడు మానినిఁ బాణమేయగా । గళవళమందెనన్నఁ జెలిగన్గొనవెల్లగు వింతవారికిన్॥ ౬

దివసాభిసారిక.

చ॥ జనములఁ బట్టణాధిపతిజాతరకంపరఁ బిల్వబంపగా । వెనుగొని
యూరనింటగల పెద్దలుపిన్నలుముందరైనచోఁ । బనిగలయట్లునిల్పియె
డబాటుగగాముక కామినీమణు । ల్గొనకొని కేళికుంజములఁ గూడుచు
నాడుచుఁ బోయియుద్దరుల్॥ ౭

సామాన్యాభిసారిక.

చ॥ సొలపునొయ్యారపున్నడలు సొమ్ములుమేనఁ జలింపమేఖలా । కల
కలరావమ్ములెలగఘల్లనియందెలుమ్రోయబైటనోఁ । గులుకువిసాళిని
బ్బరపు గుబ్బలయుబ్బులు మీరసొంపుతో । జిలుగుముసుంగుబూనివెల
చేడియజేరెఁ బ్రియోపకుంజముల్॥ ౮

ఇది కేవలయభిసారికాలక్షణంబగు సప్తమకుసుమము.

—:o:—

వ॥ ముగ్ధలజ్జాప్రధాన మధ్యలజ్జామదనసమాన ప్రగల్భకామప్రధాన ధీరాధీరధైర్యాధైర్యప్రధాన జ్యేష్ఠస్నేహాధిక్యప్రధాన కనిష్ఠన్యూనస్నేహప్రధాన తృప్తరతిసంతృప్తరతి సంతృప్తతృప్తాతృప్త యతృప్తాశాతృప్త యన్యగూఢచేష్టాప్రధాన ముగ్ధవోలెంగస్యసామాన్య ధనప్రాప్తిప్రధానగా నష్టవిధనాయికల నుదహరించితి నింకబూర్వగ్రంథ సంప్రదాయంబునం దొమ్మిదవదియగు ప్రవత్స్యత్పతికం దెలియజేసెద నల్లది తత్క్షణ ప్రయాణోన్ముఖుండగు పతింగలయది, అదిపతిసాన్నిధ్యంబునం జేసి ప్రోషితభర్తృక విరహోత్కంఠిత విప్రలబ్ధలయందుం బ్రియునితోఁగలహించి యవమానింపమిఁ గలహాంతరిత యందు నన్యోపభోగ చిహ్నంబులంగని కోపింపమిఖండితయందు గృహసజ్జీకరణంబులేమి వాసకసజ్జిక యందుం బతిప్రయాణంబునివారింపమి స్వాధీనపతిక యందు నభిసరణోత్సవంబుకల్గమి నభిసారికయందు నంతర్భావంబుకార్భావ నటులష్టవిధ నాయికలయందంతర్భావంబుకామినం తజ్జాపంబుకలిమి నంగీకరింపవలసెనది కాకువచనము కాతరవీక్షణము గమనవిఘ్నోపదర్శనము నిర్వేదముసంతాపము సమ్మోహము నిశ్వాసము బాష్పము మొదలగు చేష్ట.

లంగలదియల॥ ౧

ముగ్ధాప్రివత్స్యత్పతిక.

చ॥ పదరుచిబాళినాయకుడు పైనముబోయెదనంచుఁబల్కిన । నృదతియువిన్ననై కడునుసూరనిమోమజవాంచియుండగా । బొదలికమీర నెచ్చెలియపూపొదచాటుక నిల్చియిద్దరుం । బెదరికపుంగిలింప నెరపింగలకోకిలకాకలీధ్వనిన్॥ ౨

మధ్యాప్రివత్స్యత్పతిక.

చ॥ పొలతికొంయిప్పుడూరికిని బోయెదనంచు విభుండుపల్కిన । న్నెలకొనిబాష్పపూరములనింపదుకన్నులవెచ్చగూర్పమన్ । వలదనివిఘ్నవాక్యములు వల్కదుతత్తరమందియుత్తరిం ॥ బలుమరుఫాలమందడవెంబాణినిబఱిహ్మాలిపింబఱింపఁగన్। 3

ప్రౌఢాప్రివత్స్యత్పతిక.

చ॥ ఒసరినకూర్మితోడవిభుఁడూరికిబోయెదనంచుఁ బల్కిన । న్వానుడులతాంగిచేతికిని వీడెమొసంగుచుబోయిరమ్మనీ। మనమునబత్తిమెన్నటికిమాపయినుంచుముపాళినాయకా । వినియెదువింతగాగనిది వెంబడినాశుభవార్తలన్నియున్॥ ౪

పరకీయాప్రివత్స్యత్పతిక.

చ॥ మగనిద్రుణీకరించితినిమామకునత్తకుదుద్దుఁబట్టితి । న్నగడిననీతిబాసితిననీతయినీవికబైనమైనహా । వెగటగుబాపమిట్లనుభవిపకందీరునెయిట్టిమేనికిం । దగుదగుమన్మథాగ్ని బరితాప సముద్ధితతీవ్రవేదనల్॥ ౫

సామాన్యాప్రివత్స్యత్పతిక.

చ॥ పదరుచునీవిటూరికినిబైనముబోయెదనన్నమాత్రిలో । నదటున మేనుచిక్కి వలయంబునుబారెను నీదునుంగరం । బదిరయొసంగినంగరమునందుధరించెదఁ గంకణంబుగా । చెదరగనిమ్మటంచు వెలచేడియదూసి విటుండునిల్పఁగన్॥ ౬

ఇది కేవలప్రివత్స్యత్పతికాలక్షణంబగునవమకునుము.

వ॥ మఱియుం బూర్వగ్రంథసంప్రదాయంబున సమాగచ్ఛత్పతికయు
నియెడు పదియవనాయిక గ్రహింపంబడియెడు నది దేశాంతరగతుండై
యుండి తత్క్షణంబున వచ్చు నాథునింగని సమ్మోదానందాశ్రు విరహతాప
శాంతులం గలది, సద్యస్సమ్మోదము అబ్బురపాటు గగుర్పాటు అద్భు
తాలోచనము ప్రాగ్విరహతాపశాంతి స్మితపూర్వోత్సాహభాషణ
ము ముఖవిలాస హర్షాశ్రు సిద్ధమనోరథావాప్తులు మొదలగు చేష్టలం
గలయదియు॥ ౧

ముగ్ధాసమాగచ్ఛత్పతిక.

చ॥ చిరముగ రాఁడిదేమొయని చింతిలి మార్గముఁ జూచి చూచి మం ।
దిరమున కూరనుండి నెడ దేరగ వచ్చిన నాథుఁ గాంచి బి । త్తరికుచకుంభఘర్మ
కణధారలఁ బాద్యమొసంగినవ్వాల । స్వరులనుబూజజేసి కను వేగఁ జనెం
బడకింటిచాయకున్॥ ౨

మధ్యాసమాగచ్ఛత్పతిక.

చ॥ ఒదవినకూర్మిదూరమున నుండియువచ్చిననాథుఁ జూచి తా । గద
సికవుం గలింపగమకరంబానరించును నింటిచాయఁబోఁ । బదటమునొందు
నిట్లుభయపక్షకుతూహలనిశ్చితాత్మయై । కదలుచునిల్చుఁ గొమ్మజిగిగ్ర
మ్మిన చిత్రరుబొమ్మకైవడిన్॥ ౩

ప్రౌఢాసమాగచ్ఛత్పతిక.

చ॥ కన్నులబిత్తరంబువలిగబ్బిచనుంగవనుబ్బుమోముకు । స్వన్నెగ
నవ్వ్యగ్గలెఁ బతివచ్చెనుయిప్పుడదేమిదెచ్చెనీ । సన్నుతపూర్ణచంద్రినకు
జల్లనితమ్మికిదావినాచ్చకుం । దిన్ననచిల్కపల్కులకు దీయనదుచ్చ వి
భుండు నుచ్చెలీ॥ ౪

పరకీయాసమాగచ్ఛత్పతిక.

చ॥ పడతుకయూరనుండి పతిబాసినయానడు వీథిబోవగా । నెపయు
కదాగవాటము నొకించుకనోరగ జేసియుంటివా । రుడుగక నాపుమా
టకొక యుత్తరమొక్కటివేరెయిచ్చుచుం । దపవుగఁ జూచిమైమెవి రహా

సామాన్యాసమాగచ్ఛత్ప్రతిక

చ॥ తడయఁకనూరనుండిపతిదవ్వులరానెదురేగిబాష్పముల్ । వడివడి జిందగద్గదిక వార్తలఁగేహముఁజేర్చి శయ్యపై । నిడిబహుళోపచారములనింపొనరింపుచువారకాంత తా । విడుచును రొక్కపున్ముడుపువేమ దిబెచ్చులుసూటిడేరగన్॥ ౬

ఇది కేవలసమాగచ్ఛత్ప్రతికాలక్షణంబగు దశమకుసుమము.

వ॥ గ్రంథవిస్తరభీతిచే నీనాయికల కుత్తమ మధ్యమాధమత్వంబులు వివరింపంబడదయ్యె నైనన వ్విధత్రయంబందుం బఁడితులూహించి కనుంగొనుటసులభంబు, మరియు విశ్వాసంబుకలిగి యూరటగా భార్యవమునందు సంచరించునది సఖియనంబరగు నీసఖియలంకరించుటయుపాలంభించుట శిక్షించుట పరిహాసించుటనగు నీకార్యంబులంగలయది. అందు

అలంకారిక.

చ॥ కులుకుమెరుంగుగుబ్బపయిఁ గూరిమినాథుని కేల్పొలంగగా । వలనుగఁబత్రికాంకురము వ్రాయునెపానరహస్యవేళనా । చెలువునిగోరుచన్ను మొనజేరిన యుల్కలతాంగియచ్చెలిం । గలువలబంతిచేవిసరెఁగన్నులసవ్వుచుహంకరింపుచున్॥ ౭

ఉపాలంభన

ఉ॥ మిక్కిలిగర్జసేయుచును మేఘముభూస్థలినెల్ల చోటుల । న్నెక్కవవర్షధారలనునింపుఘటింపువిధంబునాతిరో । మక్కువనీపయిన్నిలిపెమంచిదిమత్సఖివైననీవుమే । లక్కజలేశమవ్విభుని యందిడవైతిప దేమిచిత్రమే॥ ౮

శిక్ష.

చ॥ వనితనికుంజముంగదియు వల్లభశేఖరుఁ గృష్ణుజూడనిం । పెనయఁగఁజూచువేళ విభుడిట్లనుచుం గనగూడుమెల్లనన్ । దినమునరుంకత్తుల్నైరపుఁ డేంట్లును రేఁబరిభ్రమించుచు । జ్జనజటులాగ్రచంచువుల చంచలమత్తచకోరసమూహముల్॥

పరిహాసిక.

చ॥ చెలులుదశావతారములఁ జిత్రములందులిఖించియిందులో, వెల సెడిసప్తమాకృతికి విస్ఫుటనామముఁదెల్పుమాయనం। దులతులసిగ్గుని గ్గులుకదొంగలరెప్పలగుప్పళింపగా। జిలిబిలిముద్దులేనగవు చేతనెయుత్తరమిచ్చెసీతయుర్॥ ౫౫

వ॥ దౌత్యవ్యాపారపారంగతయగునదిదూతియనఁబడునాదూతినాయికానాయకులకు సంఘటనంబుసేయు విరహము దెలుపుటయునానులం గలయది॥ ౬

అందుసంఘటనము

చ॥ రసికులుమెచ్చగానిపుడు రాతిరియయ్యెనుచిమ్మచీకటు। ల్బసలకదంబపాంబరవిలాసమునందిశలాక్రమించెన య్యసమశరుండునుత్పల మహాస్త్రమునెక్కి డెయావతంబుపై। యొనపరిమాటలేలసమయోచితకృత్యమునిర్వహింపనే॥ ౭

విరహముదెలుపుట.

మ॥ సరసీజేక్షణకృష్ణదేవవినుమీసత్యంబునామాటమే। ల్వరగన్నాథదశాంతదీపకళికాభావంబునుఁజెందెను। న్నరయన్నీవుపదపద్మమాణనిరతిన్ స్నేహంబులూహింపుమా।భరసర్వంబుమహాంధకారరహితత్వం బందిశ్రీనింపగర్॥ ౮

ఇది సఖ్యాదిలక్షణంబగు నేకాదశకుసుమము.

గద్యం.

ఇది శ్రీమత్కోదండరామ వరప్రసాదలబ్ధ చతుర్విధ కవితాధురీణ భరద్వాజ గోత్రపవిత్ర వేంగళ మంత్రిపౌత్ర రంగరాయామాత్యపుత్ర సత్కవిజనమిత్రకుకవిలతాలవిత్రగుడిపాటి వంశపయఃపారావారరాకాసుధాకర సురతాని కోదండపతిప్రణీతంబైన శృంగార రసమంజరి యందు ఏకోన షష్టి పద్యశతంబులుం జతుర్దశ వచన కేసరంబులుం గలిగి నేకాదశ కుసుమంబులచే నురువణించు ద్వితీయగుచ్ఛము సంపూర్ణము.

—:—



శృంగారరసమంజరి

తృతీయగుచ్ఛము.

క॥ శ్రీరంగధామనఖవి । స్రాశితమకరీకలాప ధగధగితకుచాం । భో
రుహకుట్మలయగుమా। శ్రీరంగేశ్వరియభీష్టసిద్ధులొసంగుఁ॥ ౧

వ॥ శృంగారరసంబునకు నాయికానాయకు లిరువురు నిరూపింపంబడంపగినవారై యుండుట నింక నాయక లక్షణంబుదహరించెద నందునాయకులు- పతియు ఉపపతియు వైశికుండను ద్రివిధులగుదు రెట్లన విధ్యుక్తపరికారంబునం బాణిగ్రహణంబొనర్చునతండు పతి॥ ౨

అలపతి.

చ॥ సరససుధాకణంబులనుచల్లగఁజిందుముచందమామపై । నెరయ
ఫణాతపత్రముఁనీడగ సేయవ దేలవాసుకీ । వరసురవాహినీజలరవంబుఁలఁ
జల్లుమునూగఁ మెల్లెడం । దురుసగునెంపచేగిరిజతోఁ శివనుశాంతివహిం
పకుండఁగఁ॥ ౩

వ॥ ఈపతి అనుకూలుండు దక్షిణుండు ధృష్టుండు శఠుండునసజతుర్విధుడగు నెట్లనఁబరాంగనాపరాఙ్ముఖుండై సర్వదా స్వీయానురక్తుఁడగువాఁ డనుకూలుండు। ౪

అల యనుకూలుఁడు.

చ॥ వసుధమృదుత్వమొందుదినవల్లభశైత్యముజెందుమాఁగఁమా ।
వెసలఘువృత్తినింగనుము స్వేదమణించుసమీరచెంతనే । పొసఁగుము
దండకావనమహామ్మెఁహగాగగిరీంద్రపీతయుం । పెసగగనన్నుగూడిచరియిం
పుచుఁగానకువచ్చుచుండఁగఁ ౫

వ॥ నాయికా కదంబంబు నందు సహజసమానురక్తి గలవాఁడు దక్షిణుండు॥ ౬

అలదక్షిణుండు.

ఉ॥ ముందటనున్న మన్మథవిమోహనలోచన లెందరేనినే । నిందఱి
యందు నక్షియుగమేక్రియనిల్పెదనంచు నెంచితా । సంపను మీర
మీలితదృగంచలుఁడై మధుసూదనుండునిం।పొందగమేనఁగ్రొంబులకలొ

రగ నిర్భేదరస్మితాస్యుఁడై। ౭

వ॥ నిశ్శంకంబుగా నేరంబొనర్చియు నాయికచే బరిహరింపంబడియు భయంబొందక మరల్రియంబులం జెప్పెడువాఁడు ధృష్టుండు॥ ౮

అలధృష్టుడు.

చ॥ విరివిగదారహారములువేయుచు వాకిలి వెళ్ళఁగొట్టినన్। గరిమవిభుం డుదూరముసఁగన్గొనుచుం డెనుశయ్యచెంతలం। గరనలయంబునే వెదుక గ్రొక్కనఁదానెదుకంగవచ్చెనే। బరునడిదిట్టినన్నగుడఁబార్శ్వమునంబ వళించెనచ్చెలీ॥ ౯

వ॥ కాంతయందు కపటంబొనర్చు వాఁడు శఠుండు। ౧౦

అలశఠుండు.

చ॥ విరిసరికొప్పునందురిమిపింతగఁగస్తురిబొట్టమర్చియు। స్సరసతిహారముల్నెరపిసమ్మతిఁగామిని విశ్వసించిన। స్త్వారువగుగాంచి కాగుణమొయారముగాసవరించు చాయగా। వెరపున నేలఁబోకముఁకపీడి చెవిత్తరి తత్తరింపఁగన్॥

ఇది కేవలపతిలక్షణంబగుఁ బ్రథమకుసుమము.

వ॥ ఆచారహీనుండగు వాఁడుపపతియగు॥ ౧

అలయుపపతి.

చ॥ మెలగెడుశంకచేతసని మేపతఁ జూడగ రాదువేడుకన్। వలయనినాధభీతిసుఖవై ఖరిగౌగిటజేర్పరాదుగా। కులుకుమెఱుంగుమోవిఁ బలుకుమ్ములు సేయఁగరాదునెమ్మదిం। గలమణితమ్ముగల్గదుపకాంతుని పొందొకపొందెయింతికిన్ ౨

వ॥ ఈయుపపతి కనుకూలదక్షిణధృష్టశఠత్వంబులుగల వందుశఠత్వం బునియతంబు। మరియుసకలవేశ్యోపభోగరసికుండువై శికుండు॥ ౩

అల వైశికుఁడు.

చ॥ నెలకొనికాంచికింకిణిఘుణిల్లనిమోఁయఁగఁగఁరపాళికం। దలగక వింతకూగిబకదారిరవంబులుకుల్కఁజూపులం। గలయబెడంగుఁగన్బొమలోకానొకలైనచలింపసొంపున। స్మెలగెడువారకాంతరతిమెచ్చెదనేవ

లరాజునా క్రిగ॥

వ॥ ఈనై శికుండుత్తమమధ్యమాధమ భేదంబులం ద్రివిధంబులంగల వాడు, ప్రియకెంతకోపంబైనను మఱిమఱి యుపచారంబు లొనర్చువాడు త్తముఁడు॥ ౫

అందుత్తమనైశికుఁడు.

ఉ॥ కేకరలీలనించితికను కెంజగిఁజూచియుఁ జూడనట్లుగా। పైకొనియూటలాడదును పంతుగనవ్వదుజూడఁ డెవ్వరిం। డీకొనిశయ్యఁజేరిమనుతీరుసఁ గాంతకు పీడెమియగా। నాకుమడంచువింతగను హారముఁ గూర్చనతో త్తమాంగుఁడౌ॥ ౬

మధ్యమనైశికుఁడు.

చ॥ అగడునహాస్యలాస్యపహాసముమానివిలోచనాబ్జము। బ్రిగులఁగశోణమైనఁగని మెచ్చుచుగుబ్బలఁ బత్రికాంగముల్। వగవగరీతిమేనికినినై ఖరిమాపటివేళఁబెట్టుచున్। సొగసులఁ జూతుగాకయనుచున్నిలిచెన్నిలయాంగణంబునన్॥ ౭

వ॥ లజ్జాదయాభయంబులువర్జించికామక్రీడలయందు కృత్యాకృత్య విచారంబు సేయనివాడధముఁడు॥ ౮

అందధమనైశికుండు.

ఉ॥ న్యాయములజ్జయుంగరుణ నమ్మికకోపభయైకలేశమిం। కేమెడజూచినన్మదిన్నోకించుక నెంచకఁ బుష్పకోమలిం। బాయకఁ గండజేయు ఖరపాకవిచక్షణునెందుగాంచిన। నోప్రియరైనై శికాధమ శిరోమణి వీఁడని పౌరకామినుల్॥ ౯

ఇది యుపపతినైశికులలక్షణంబగు ద్వితీయకుసుమము.

—:౦:—

వ॥ మానిచతురులు శఠాంతర్భావులు॥

అందుమాని.

చ॥ మనముమహేంద్రవజ్రమగు మాటలుతీయని తేనె కోటలా। నని చెలివల్కఁగోపమున నచ్చటనిల్వకఁబోయిమళ్ళితా। ననువుగవచ్చి

యుంబ్రిమును లాపకనావళిమోము సేయునా । ధునిపయువ్రాలె దేవ్యగ
తిశోపగనింతికబూతుభావముర్. ౨

వ॥ వాక్చేష్టలవ్యంగ్యము గలవ్గాడుచతురుడాచతురునకు వచనవ్యం
గ్యసమాగమముచేష్టావ్యంగ్యసమాగమంబని రెండులక్షణంబులు. 3

అందు వచన వ్యంగ్యసమాగమము

ఉ॥ ముద్దియరో భయంకరత మోఘనకూటజటాలమైనయీ । యద్ద
నురేయివేళలఁమహావనవాటికవాహినీతటిః । హద్దిర యొంటిబోయెద
వె యక్కట తెల్ప వెవ్వేమిమినింతనే । యొద్దికమీరునీకునెవరో తగినట్టిస
హాయమెన్నగ౯॥ ౪

చేష్టావ్యంగ్యసమాగమము.

తే. గీ. ఎమ్మెగాఁడొక్కబంగారు నిమ్మపంపు । కరజములనెత్తనొక
వింతహారువుమీర । మందిరద్వారరచితార్కమండలమున । బిందువొ
నరించి చనియెఁ బూర్ణేందువదన. ౫

వ॥ ప్రోషితపతి ప్రోషితోపపతి ప్రోషితనైశికసంపసం బతి త్రియం
బు ప్రోషితత్వమెందు॥ ౬

నందుప్రోషితపతి.

ఉ॥ నెమ్మియిసుల్నరుల్నెరులు నెమ్మొగమద్దముకన్నులంటిమా । త
మ్ములు మాటలాయమృతధారలుగుబ్బలిజోడుగుబ్బలా । యెమ్మెలరం
భలూరువులుమెవ్వతెకవ్వః తాశికోమణిం।గమ్మకరొమ్ముపై నిడకఁగం
తుని తాపము శాంతిబొందునే। ౭

ప్రోషితోపపతి.

మ॥ జలకేళీకుతుకంబునంజనుచు నిచ్చన్వెంటనేనొంటిరాఁ । బులక
ల్గుబ్బలనంకురార్పణముతై పొంగారగాజూచితా । కలితాంతస్మితదృక్
రఁగిత చమత్కారంబులంజాణయూ । చెలినన్నుందనసొమ్ముజేసికొను
టల్ చింతిం చెదన్నమ్మదిన్॥ ౮

ప్రోషితనైశికసంపు.

చ॥ కులుకునొయ్యారపుమ్మసుఁగుఁ గొంగరజారగగుబ్బుబ్బగా । సొ

లపులుమీరఁగా గోసరుఁజూపుఁ మమరాజవీథిలో। మెలఁగుచుగిల్కు-గిల్కు-మనుమెట్టెల మెట్టవార కాంతమై। చెలువుగ గాననౌ మదన చేష్టల నెప్పటికిందలం చెదన్॥ ౯

అనభిజ్ఞయందు రసాభాసుండు.

చ॥ పొలతిరొయెవ్వరుఁగనని పూవులతోటకు నొంటిఁబోయితి। న్నెఁపున భావగర్భముగఁ జూచితి వీడమువీడులీలగా। బలిమినిగుబ్బలే వ్వకగబయ్యెదజూచితన్నమిఁజేసిన। న్నెలమినినింగితం బెరుగడేమిట వాని కెరుంగఁజేసెదన్॥ ౧౦

వ॥ సఖియుంబోలెనాయికఁ బరిహాసించువాఁడు పరిహాసకుఁడు.

ఈకీ్రయు ప్రియుకృతపరిహాసము.

చ॥ చలమున జుల్కు జేసి బామసైగలుజూపెన మీరునెచ్చెలు। ల్బిలిచినమాటలాడినని ప్రేమనుగృష్ణుడు కేళనవ్వినం। గులుకుమెఱంగు మోవిపలు గుప్పుచుచుక్కలనుమ్మలింపఁగా। నెలకొనె రాధ నీత్కృతుల నింపుచుమోమజవాం చెసిగ్గునన్. ౧౧

వ॥ అవస్థాభేదంబులు నాయికలకుగల్గునట్లుస్వతస్సిద్ధంబుగా ననుకూలదక్షిణధృష్టశఠులగు నాయకులకుంగలుగనేరవు. విప్రలబ్ధఖండితాదిభేదంబులంగీకరింపంబడెనవిగా నెన్నంబడుగాని యవిసాంప్రదాయంబులు కావు మఱియునొక్కప్పుడు వ్యత్యాసముగా గలుగం జెప్పిన నది రసాభాసంబగు॥ ౧౨

ఇది తృతీయకుసుమము.

వ॥ మఱియు నీనాయకులకు పీఠమర్ద విటచేటవిదూషకులన నర్మసచివులు నలుగురు కలరందు కుపిత స్త్రీప్రసాదకుండు పీఠమర్దుండు।

అలపీఠమర్దుండు.

ఉ॥ మానముమానకున్నఁగడు మంచిది మాటలుదైన్యమందనీ। పూనికనీదుమేనొరపి పోమిపరీమళలీలజెందగా। మానితమూర్తితాక్షివయుమిక్కి-వ నెన్నెనికొంగిచితో। వానివరక్షలంబునకు వందన మేనొన

రింతునిత్యముఁ॥ ౨

వ॥ కామతంత్రికలాకోవిదుండు విటుండు॥ ౩

అలవిటుండు.

మ॥ ఇదిగో వచ్చెసుధాకరుండు పవనుండే తెంచెభృంగీతతు । ల్గది
సెఁ ఝంకృతిమీర సిద్ధరసనుల్గానిన్ని జేకూర్చెఁ యా । మదనుండేయన
వద్యవైద్యుఁడగుచున్మాన్సంగబాణేశుపై । మదిలోనాగ్రహరోగమెట్లు
నిలుచున్మత్తద్విరేఫాలకా॥ ౪

సంధానకుశలుండు చేటుండు-అలచేటుండు.

మ॥ అదిగోవచ్చెను నందనందనుడు దైవాధీనయత్నంబుగా । ని
దిగోవచ్చెను రాధకుంజమునకై యీపొందగానంచుదా । బదటంబందు
చుఁదీర్ఘికన్వెదకుచుం బానీయపానేచ్ఛగా । గదలెన్నర్మసఖుండుఁనింపు
దనరంగాఁగైతవశాంతుఁడై॥ ౫

వ॥ అంగవికారాదులచేఁ బరిహాసించువాడు విదూషకుండు॥ ౬

అలవిదూషకుండు.

ఉ॥ పయ్యెదకొంగుఁబట్టి యలభామనుశయ్యకుఁజేర్చి యంతనే । నె
య్యముమీరరైకముడి నేర్పునవీడుచు నంతలోననే ॥ యెయ్యెడనోవి
దూషకుఁడుయేఁచెదరంగనొనర్చెనక్కటా । చయ్యనవేకువం దెలుపు
సాహసకుక్కుటకంఠనాదమున్॥ ౭

ఇదిచతుర్థకుసుమము.

—:o:—

సాత్వికభావములు.

చ॥ తలకొనునట్టిలేజెమటు స్తబ్ధతయుం బులకాంకురంబులుం । బ
లుకులఁదోచునట్టి స్వరభంగము కంపనమున్వివర్ణముం । బలుమరు
బాష్పముంబ్రళయభావమునుం దగునట్టిలీలలే। యలవడు సాత్వికోదయ
గుణాష్టకమైకవిసమ్మతంబుగన్ ౮

సాత్వికోదయము.

చ॥ పలుమరుగద్గదస్వరము పాడిమచెక్కులమేనబుబ్బులుం । బులు

చను మోపమైగనులబాష్పము గుబ్బలఘర్మపూరము । ల్నెలకొనునెన్న
దస్వడత నెమ్మదిలోఁబ్రియయంబుగాంచియూ । చెలిపురవీథిలోరసికశేఖరు
రఁగనిజూచి చేమకో। ౯

వ॥ రతిస్థాయీభావంబునశృంగారంబు. సంభోగవిప్రలంభ భేదంబు
సం ద్వివిధంబగునందు సంభోగశృంగారము॥ ౧౦

చ॥ గగనముసంచలించె గరికంపమునొందెను జారెమేఘముల్ ।మి
గులగురు దుర్విలంబాదలె మూరిగ నాడెసురాపగోర్మిక । ల్నెగడికపోత
ముల్వలికె నీటుగసల్లె జెజముద్రా । సాగెసెవరుంబెనంగు నెపఁ । జూ
క్కలురాలెను దిక్కులెల్లఁడర్క॥ ౧౧

విప్రలంభ శృంగారము

చ॥ జలధరజాలము ల్మెరయ సారెకునీవిటువచ్చుమార్గముం । గలయఁ
గఁ జూడగోరి పతికంఠసమీపముఁజేరెఁబ్రాణము । ల్వలపుమీరితానె
గరవచ్చెదనంచుదలంచియున్న । న్వలరుహాపత్రి దంభమునఁ జన్గదరె
క్కలుదాల్చెనద్దిరా। ౧౨

వ॥ ఈవిప్రలంభ శృంగారమునకు దశావస్థలుగలవు వానివివరిం
చెదను॥ ౧౩

తే-గీ॥ తలపులోనభిలాషచింతాస్మృతులును । వెలయుగుణకీర్త
నోద్వేగవిలపనమును । మన్మథవ్యాధిజడతలునొసరులయము । వలపు
ననుబూనునివిదశావస్థలనఁగ॥ ౧౪

వ॥ ఈయవస్థలయందు సంగమేచ్ఛ యభిలాషమనంబరగు॥ ౧౫

అలయభిలాషము.

తే-గీ॥ తరుణినెమ్మోనిలావణ్యసరసియందు । కేదుకనువాలెనా మ
నోవీక్షణములు । మనసుఘనమాటనచ్చటమగ్నమయ్యె । జుక్కనివిగా
నదేలాడెజూపులప్పుడు॥ ౧౬

వ॥ సందర్శన సంతోషప్రకారంబులం జింతించుట చింత॥ ౧౭

అలచింత.

తే.గీ॥ సాకెనుచేసు యీనికుంజంబుచెంత । కలయఁ జేతిపలకల

కంఠరవము । వేగరాఘకుబాడమునువిభ్రమములు । దూరమటంచుమన యనాబ్జతోరణములు॥ ౧౮

వ॥ ప్రియాసంబంధచేష్టాదులజ్ఞాపకముస్మృతి॥ ౧౯

అలస్మృతి.

చ॥ వినుతగుణాఢ్యుఁడైన రఘువీరుఁడదేమొవియోగమొందియు । ఘనముగబాష్పపూరముగన్నులనించఁడు నూర్పుదాల్పఁడిం । పొనరఁగ మేనఁ గ్రొంబులకలూరిచలింపకనుండు టెల్లనా । జనకనుతావిలాసబహుసంస్మరణానుభవప్రభావముల్॥ ౨౦

వ॥ విరహావేళంగాంతాసంబంధస్మృతి యొనర్పుటగుణకీర్తనము॥

అలగుణకీర్తనము.

తే-గీ॥ గురుకుచస్పర్శమేస్పర్శకూర్మిమీర । నెలదమ్ముఖవీక్షణంబెవో వీక్షణంబు । అంగనాసంగకేళికథానులాప । సమయమేకదసమయంబు జాణులకును॥ ౨౧

వ॥ కాయక్లేశంబుచే సకలభాగ్యములను హేయంబులనితలంచుట యుద్వేగము॥ ౨౨

చ॥ ధరవిషపాలవిత్తగుసుధాంశునినొక్కనిగాగనద్దిరా । సరకరుణా సరోజ మదవారణమైతగుని వ్యసంతుని । స్మరునిఫిరంగిగాని తసమచ్చితి వెంతటిపెద్దనై తివో । యిరవుగనేమిచేసెదవికింతటికన్నను వీరజాననా॥

వ॥ ప్రియనాశ్రయించిన కల్పితవ్యవహారము ప్రలాపము, దీనికంతఃకరణ వికారంబుగావించుట యుత్కంఠయగు॥ ౨౪

అలయుత్కంఠాప్రలాపము.

తే-గీ॥ రామయపుష్పవీథిని రాకమున్నె । యెవ్వరేమనిరోలేక నెంత మాత్రి । మైనమదినిల్పనాయింక నేనునెట్లు । శంబరారాతిశరబాధసంచరించు॥ ౨౫

వ॥ ఔత్సుక్యసంపాదిత మనోవిపర్యాసముచేత నూహింపఁబడుప్రియాశ్రిత వ్యథావ్యాపారమున్మాదమనంబడు నదికాయికవాచికంబులనరెండువిధంబులయ్యె నందుకాయికోన్మాదము॥ ౨౬

చ। ప్రియసఖి తాఁ బ్రియున్ శుభముఖ శ్రీ ముఖముఖంబని యెంచి నాయకుం।
డతులితలీలమీరఁ బరిహాసముఁ జేసె యెంతయేనియుం। బ్రియవచనం
బులేమిగని [illegible] పలిమాటలు [illegible] యతపులకాంకితంబయిన
హాస్యము చేయఁదివ్యం బ్రియురాలికిఁ గెం। ౨౯

వాచికోన్మాదము.

చ। నెనరునఁ బ్రోయుతా మను [illegible] చూపులు మళ్ళుకున్న నె
మ్మనమును బంపి [illegible] యడవన్నిక [illegible] మయ్యెదా। నెనయఁగఁ దర్శిన
స్మగుణ [illegible] పారిణా మీరమున్నదే। యనుపన కార్యపద్ధతి సహాయము
సేయగ [illegible]॥ ౩౦

వ। ప్రియమాత్ర [illegible] సంభవంబగు తాపంబు వ్యాధి॥

ఉ॥ వ్యాధి.

క। [illegible] లికతాపంబార్పన్। [illegible] చందనంబులు దార్పం। జా
లగ [illegible]। దేలించిలు [illegible] మిటునిం పెదరే॥ ౩౧

వ। విరహా [illegible] జీవము గలయవస్థ జడత॥

అలజడత.

చ। మొదలిసిన [illegible] మేమివినిశ్చల తారకాక్షులుం। గదలక
నుండుటం గరము కంకణభావవిహీన [illegible]। జెదరనియట్టి యింతికిని
[illegible] బొమ్మకు భేదమొక్కటే। [illegible] గదలికనీదు పేమివినిపుం [illegible]
ను మేన లేమకున్॥ ౩౩

వ॥ దర్శనంబు స్వప్నచిత్ర సాక్షాత్కారంబులం ద్రివిధంబగునం
దు స్వప్నదర్శనము। ౩౪

ఉ। హారములం గ్రహింపఁ దొకహస్తము కంకణమంట డెంతయుం।
గూరిమి [illegible] మయ [illegible] యేమికో। యారమునన్న
[illegible] గలయం [illegible] కేకిపి [illegible]। [illegible] కంచునా మనము
[illegible] దేవలోదరీ। ౩౫

చిత్రదర్శనము।

గ। [illegible]

స్వాలపులుమీరఁగోరనెలవంకల దిద్దుచుహాస్యలీలచే । నెఱమినిసీఱఁజార్వఁ
జిదియేమనియొప్పటికిపెనెంచితా । పాలతియుభావచిత్రవిభుఁదగఁ జేసు
విమోహితాత్మయై॥ 39

సాక్షాద్దర్శనము.

చ॥ చిరగతినెగులాడకు వెసిగ్గమసంబచలత్వమొందకే । నెరపకుమీ
నిమేషమును నేత్రమ యించుకతాళుమన్మథా । కరమున వేణువుందన
రకర్ణావతంసిత కేకిపింఛుఁడై । సుచిరలీలవచ్చెనిదె చూచెదశ్రీధరుఁడై
నకృష్ణునిన్॥ ఇది పంచమకుసుమము.

సీ॥ శ్రీకరసంపదరీకాగ్రగణ్యుఁడు వహిమామగుడిపాటి వంశభవుఁ
డు - బిరుదుగావరఘంటసురతాణిపేరందిమహితుఁడౌ వేంగళమంత్రిపౌ
త్రుఁ । డతులితుఁ డౌరంగయామాత్యతనయుండు వీరమాంబానందవృ
ద్ధికరుఁడు । సింగనవెంకన శ్రీనిధులనుజులై భాసిల్లు కోదండపతిఘనుం
డు ।సరసకవితాచమత్కారసార్వభౌముఁ। డవనిశ్రీరంగధామదయాశ్రి
తుండు । మొలమిరసమంజరినిరచియించెనందు । నలఘులైతగు గుచ్ఛ
త్రయంబుదనర॥

గద్య.

ఇది శ్రీమత్కోదండరామ వరప్రసాదలబ్ధ చతుర్విధ కవితాధురీణ భరద్వాజ గోత్రపవిత్ర వేంగళ మంత్రిపౌత్ర రంగరాయామాత్యపుత్ర సత్కవిజనమిత్రకుకవిలతాలవిత్రగుడిపాటి వంశపయఃపారావారరాకాసుధాకర సురతాని కోదండపతిప్రణీతంబైన శృంగార రసమంజరి యందు ఏకోన షష్టి పద్యదళంబులుంజతుర్దశ వచన కేసరంబులుం గలిగి యేకాదశ కుసుమంబులచే నుపవణించు ద్వితీయగుచ్ఛము సంపూర్ణము.

క॥ శ్రీరంగనాయికానవ । నీరజసమపాదయుగమునేబూజించున్ ।
శ్రీరంజిలురసమంజరి । సూరిస్తుతపారిజాతసుమమంజరిగన్॥

శృంగారరసమంజరి,

సంపూర్ణము.

శ్రీవేంకటేశ్వరవిద్యాసారముద్రాక్షరశాల. — కాకినాడ.

10785